"థాంక్స్ డాక్టర్" మనసు తేలిక పడుతుంటే కృతజ్ఞతగా అంది.

"కాకపోతే మరో నాలుగైదు రోజులపాటు అంటే స్పృహలోకి వచ్చేదాకా చాలా జాగ్రత్తగా అతడ్ని కాపాడుకోవాలి."

"ఆ బాధ్యత మీకే వదిలి పెడుతున్నాను డాక్టర్ . . . ఎన్ని లక్షలు ఖర్చయినా ఫర్వాలేదు.... హి మస్ట్ బి సేవ్డ్-"

సాలోచనగా చూశాడు డాక్టర్.

ఓ కోటీశ్వరుడి మనవరాలైన కృషికి అతడేమవుతాడో ఎందుకు అతడిపై అంత ఆసక్తిని ప్రదర్శిస్తుందో అర్థం కాకపోయినా నెమ్మదిగా అన్నాడు "మరో పది నిముషాలు ఆలస్యమైతే అతడికి నూరేళ్ళూ నిండిపోయేవి మిస్ కృషి. . . అప్పుడు మీరెంత డబ్బు ఖర్చు చేసినా లాభం లేకపోయేది."

"అయినా సరే. . ." ఓ బ్లేంక్ చెక్ అతడికి అందించింది కృషి. "దయుంచి ఫార్మాలిటీస్ గురించి నన్ను ఇబ్బంది పెట్టకండి. . . ఈ చెక్ మీ దగ్గరుంచుకొని అన్ని ఏర్పాట్లూ పూర్తి చెయ్యండి - ఇలా ఎందుకంటున్నానూ అంటే ట్రీట్‌మెంట్‌కి సంబంధించి నా పేరు గోప్యంగా వుండాలి కాబట్టి, ఇది నా కండిషన్ కాదు. . . రిక్వెస్ట్ మాత్రమే."

ఆమె ఎవరో తెలిసిన డాక్టర్ శమంత్ ఆమెను ఇబ్బంది పెట్టకుండా చెక్ అందుకున్నాడు.

"ప్లీజ్ డాక్టర్" బయలుదేరుతూ మరోసారి అభ్యర్థించింది. "నేను డబ్బు ఇచ్చిన విషయం ఎవ్వరికీ తెలియనివ్వకండి. . . ముఖ్యంగా పేషెంటుకి. ప్లీజ్."

కృషి మరో అర నిముషానికల్లా లాంజులో నుంచి హాస్పిటల్ కార్ పార్కింగ్ ఏరియాకి వచ్చింది.

"మేడమ్"

ఆమెను చూస్తూనే ఓ మూల కూర్చున్న సూరి ముందుకొచ్చాడు. గుర్తుపట్టిందామె. ఆ రోజు తన చేతిలోని వేలెట్‌ని లాక్కుపోయిన విశ్వ స్నేహితుడు.

ఇంతచేసినా యింకా విశ్వ ప్రాణాల కోసం ఆమె తీసుకున్న శ్రద్ధకే కళ్ళు చెమ్మగిల్లాయో లేక విశ్వ అదృష్టానికి ఆనంద భాష్పాలు రాలాయో కృతజ్ఞతగా చేతులు జోడించాడు మాటలు రానట్టుగా.

ఆ క్షణంలో ఆమె ఆలోచిస్తున్నది ఒక్కటే. . . ఏదైనా గోప్యంగా వుంచాలనుకుందో అది సూరికి తెలిసిపోయింది.

"క్షేమంగా తిరిగి వచ్చాక మీ స్నేహితుడికి చెప్పు. . .బ్రతకటానికీ, జీవించటానికీ చాలా తేడా వుంది. . .ఏదోలా బ్రతికేయటం కాదు జీవితమంటే... దానికి ఓ అర్థం కావాలి. కనీసం ఈ పునర్జన్మతోనైనా కొత్త మనిషిగా దర్శనమిస్తే సంతోషిస్తానని చెప్పు."

సూరి జవాబుని ఆశించనట్టుగా కారువేపు నడిచింది.

కారు నడుపుతూ అనుకుంది. సూరి తననే చూశాడేమో కాని తను డాక్టర్‌తో అను

మాటలు వినలేదుగా . . .

కాబట్టి తను డబ్బు ఖర్చు చేసిన విషయం అతడికి తెలిసే అవకాశం లేదు.

ఇంటికి వచ్చాక బెడ్ రూంలో అడుగుపెడుతూనే రేక్‌లోని ఓ డైరీలాంటి పుస్తకాన్ని తీసింది. బోర్లా పడుకుని అరమోడ్పులుగా చూస్తూ వుండిపోయింది. నిజానికి అది డైరీ కాదు.

చాలా అపురూపమైన ఆలోచనల్ని మాత్రం రాసుకునే ఓ పుస్తకం. . .

తిలక్‌నీ, కృష్ణశాస్త్రినీ ఎంత చదివిందో కేవలం ఆమెకి మాత్రమే తెలుసు. ఏ దేశంలో చదివినా, ఏ స్థాయిలో పెరిగినా ఆమె ఎంతటి భావుకత్వం కలదో చెప్పగలిగే ఉదాహరణ ఆమె రాసిన వాక్యాలు. రాసింది ఏకాగ్రతగా. . .

“నేనొక గాయపడ్డ తరంగాన్ని. స్వప్నంలా కరిగిన గతాన్ని చారికలా మార్చుకుని ఎప్పుడో విరిగి మహార్ణవంలో కలిసిన ఆడపిల్లని. అయినా ఓ అంతరంగ విహంగంలా ప్రత్యక్షమయ్యాడు - పిలవని పిలుపుకీ, తలవని తలపుకీ తొలి సాక్ష్యంలా, మనో గ్రహాంతరంలో చొరబడి ఆలోచనల పొగ మంచుతో కప్పి ఉక్కిరి బిక్కిరి చేశాడు ఎవరితను. . . వెలుగే వద్దనుకున్న చీకటి కోనలో కాంతుల తూణీరాల్ని సంధించే ఈ మనిషి నాకు మిత్రుడా లేక ఆర్ద్ర సంగీతఝురిలా అనిపిస్తూ సైతం హాని చేయగల శత్రువా.”

రాస్తున్న కృషి ఆగింది అరక్షణం పాటు.

ఏమిటిది. . .అతడి గురించి ఎందుకింతలా ఆలోచిస్తూంది. . .

“ఎందుకమ్మా కాలమా - అతనెక్కడ నేనెక్కడ అనుకుంటూనే ఇక్కడున్న నేను మరెక్కడో వున్న అతడి గురించి యింతగా స్పందించే లిప్తల్ని నాకెందుకిస్తున్నావు. అతడి పరిచయాన్ని చీకటిలో కనుసైగగా భావించగల శక్తిని హరించేస్తూ వున్న చోట వుండనివ్వక వెన్నెల్ని నా కన్నుల నింపాలని ఎందుకు ప్రయత్నిస్తున్నావ్.”

రాస్తూ ఆలోచిస్తూ ఆలోచనలకి అక్షర రూపం ఇస్తూ అలాగే నిద్రలోకి జారిపోయింది.

0 0 0 0

“రంగధాం ఇది సామాన్యురాలు కాదు”.

తన పర్సనల్ ఛాంబర్‌లో చాలా అసహనంగా పచార్లు చేస్తున్నాడు రామనాథ్ చౌదరి.

ఓ మూల నిలబడ్డ రంగధాం ఉదయాన్నే చౌదరి దగ్గరికి వచ్చింది ఎమ్మెల్యే రాజారావుతో కాదు . . . ఓ దినపత్రికతో.

అసలు చౌదరి ఫోన్ చేసి రమ్మంది ఒంటరిగా కాదు. ఆ రోజు దిన పత్రికతో - అప్పటికే పేపరులో పడిన ప్రెస్ కాన్ఫరెన్స్ వివరాల్ని చదివిన రంగధాంకి బోధపడి పోయింది అతడెందుకు రమ్మన్నదీ.

కృషి చాలా సులభంగా తమ ఎత్తుని చిత్తు చేసింది.

“పేపరులో న్యూస్ చదివావు కదూ”

“చదివేను”

"ఏ న్యూస్"

"రాజేంద్ర క్విజ్ కాంపిటీషన్‌లో ఓడిపోయిన న్యూస్"

"కాని అది ఓటమి ఎలా అవుతుంది"

జవాబు చెప్పలేదు రంగధాం.

"అసలు పోటీయే పూర్తికానప్పుడు ఓడే సమస్యెక్కడ"

ఉక్రోషాన్ని తర్కంగా మార్చి అడిగాడు చౌదరి.

"లాభం లేదు - నా కొడుకు ఓడాడూ అని పత్రికలో పడడం నేను ఓడేనని చెప్పటం లాంటిది. మనం వెంటనే ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయాలి."

ఇబ్బందిగా కదిలిన రంగధాం అన్నాడు "లాభం లేదనుకుంటాను"

"ఎందుకని"

"క్విజ్ మాస్టరు సత్యేంద్రబసు విజేత విశ్వనాథ్ అని తేల్చి చెప్పేశాడు కాబట్టి"

"వాడు చెబితే సరిపోతుందా"

"మామూలుగా అయితే నేనూ వదిలిపెట్టే వాడ్ని కాదు. కాని లాజికల్‌గా నిరూపించాడు. . . అవును సర్. . . మొదటి సెషన్‌లో విశ్శుకి వచ్చిన మార్కులు నూట తొంభై. రాజేంద్ర స్కోర్ చేసింది నూరు మాత్రమే. మిగతా సెషన్‌లో రాజేంద్రకి మిగిలింది పది ప్రశ్నలు అంటే ఏభై మార్కులు. అంటే రాజేంద్ర అన్నీ కరెక్టుగా చెప్పినా మొత్తం స్కోర్ చేయగలిగేది నూట ఏభై మార్కులేగా . ఆ మొత్తం అప్పటికే విశ్శు స్కోర్ చేసిన నూట తొంభైకన్నా తక్కువేగా. . . అంచేత మనం ప్రోగ్రాంని మధ్యలో ఆపించినా రూలు ప్రకారం విజేత విశ్శు. . ."

"నో. . . అలా జరగటానికి వీల్లేదు." గొంతు చించుకున్నాడు చౌదరి. "జరగనివ్వను. వెంటనే నేను ఏదో చేయాలి. . .ఓటమిని అంగీకరించలేను."

ఏం చేసినా ఇక లాభం లేదని చెప్పలేక రంగధాం సందిగ్ధంలో వుండగానే ఫోన్ రింగయింది.

ఉద్విగ్నంగా అందుకున్నాడు చౌదరి. "యస్"

"నేను" వినిపించింది కృషి కంఠం.

"ఎందుకు" మొన్నలానే ఈ రోజు కూడ పని గట్టుకుని ఎగతాళి చేయటానికి ఫోన్ చేసిందనిపించడంతో నిభాయించుకోలేకపోయాడు. "ఎందుకే నీకేమైంది"

"నీకేమైందో తెలుసుకోవాలనిపించింది" వ్యంగ్యంగా జవాబు చెప్పింది కృషి. "నాకు తెలుసు చౌదరీ. . . పబ్లిక్ ఫిగర్సు అనుకుంటున్న వాళ్ళ దిన చర్య మొదలయ్యేది పేపరు పఠనంతోనే అని నాకు తెలుసు కాబట్టి పనిగట్టుకుని నీ మూడేమిటో తెలుసుకుందామని ఫోన్ చేశాను."

"నీకు మూడింది"

పకాలున నవ్వు వినిపించింది. "అర్థమైంది"

"ఏమని"

"ఓ చిన్న ఓటమికే తట్టుకోలేక నువ్వు యిలాంటి మరో ఓటమి ఎదురయితే గుండె ఆగి చస్తావని. . ."

"ఒసేవ్. . . నేను చావను. . .చంపుతాను"

"తెలుసు చౌదరీ. కాబట్టే ఓటమికి భయపడి విశ్వనాథ్‌పై అఘాయిత్యం చేయించావనీ తెలుసు. . . కాని చూసేవా. . .టైం నీకు అనుకూలంగా లేదు. అందుకే కాంపిటీషన్‌కి పోలీసుల్ని ఆలస్యంగా పంపావు. ఫలితం అప్పటికే నిర్ణయమైపోయింది కాబట్టి నీ ఆలోచనలకి కౌంటర్‌లా నేను అక్కడ ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి నీ కొడుకుని పరాజితుడిగా నిలబెట్టాను. . ."

క్షణం నిశ్శబ్దం.

"ఏమిటి చౌదరీ. నిశ్శబ్దంగా వుండిపోయావేం."

తోడేలులా నవ్వాడు. "నా ఓటమి గురించి కాదు కృషీ. . .

ఆడపిల్లగా నువ్వెంత ఓడే అవకాశమున్నదీ ఆలోచిస్తున్నాను."

"నన్ను ఓడించడానికి నీ శక్తి చాలదు చౌదరీ. . .గూండాలతో దళారీలతో పెంచుకునే శక్తి మేధస్సుకన్నా చాలా తక్కువ."

"నాకు మేధస్సు కూడా వుంది"

"కాని నా మేధస్సుని జయించగలిగేటంతగా కాదు"

"చూస్తావా"

"చూడటానికి సిద్ధపడే నీకు తొలిసారి ఓటమిని రుచి చూపించాను చౌదరీ... ఇంతకాలం నువ్వెలా బ్రతికినా నాకు అనవసరం. ఇకముందు మా ఎంపైర్ కేసి కన్నెత్తి చూడకు. చూస్తే. . ."

"చెప్పు"

"ఇప్పుడు నీకు ప్రత్యర్థిగా వున్నది వృద్ధుడైన ఉపాధ్యాయ కాదు. ఈ సామ్రాజ్యానికి వారసురాలైన కృషి అని గుర్తుంచుకో"

"కృషీ. . ." ఓ ఆక్రోశంలా అరిచాడు చౌదరి. "నేనంటే ఏమనుకుంటున్నావ్."

"ఎదుటి మనిషి ఎదుగుదలని భోంచేయాలనుకునే పేరసైట్ వనుకుంటున్నాను.. . ఆ పదానికి అర్థం తెలీకపోతే నీ పక్కనున్న నీ భృత్యుడు అదే నీకు ఉచిత సలహాలనిచ్చే ఆ రంగధాని అడుగు. . . ఓ.కే." క్షణం ఆగి అంది "చివరిగా ఒక్క మాట. . . నేను పోటీ ఏర్పాటు చేసింది రెండు లక్షలు నీ దగ్గర నుంచి గెలవాలని కాదు కాబట్టి ఇప్పుడు నువ్వా డబ్బు ఇచ్చినా తీసుకోను- నేను కోరింది నీ మీద గెలుపు. తొలి గెలుపు. . . కాబట్టి గెలిచిన నా శక్తికి జోహార్లు అంటూ నన్ను అభినందించి తలవంచు. లేదూ అంటే నీ సామ్రాజ్యం పునాదులు కదిలిపోతాయ్. బై మిస్టర్ చౌదరీ. . . మరోసారి నేనిలా ఫోన్ చేసే అవకాశం కలిగించుకోకు. ఉంటా."

ఫోన్ క్రెడిల్ చేసిన వసుంధర

ఆపాదమస్తకం కంపించిపోతున్నాడు చౌదరి. మొగలి పొదలా పెంచుకున్న సువిశాల సామ్రాజ్యంలో త్రాచులా బుసకొడుతూ బ్రతికిన చౌదరి ఈ అవమానాన్ని భరించలేక పోతున్నాడు. అనుభవంతో కాకలు తీసిన ఉపాధ్యాయే ఏమీ చేయలేక తలవంచితే మేధస్సుతో పిచ్చుకలాంటి ఓ అమ్మాయి బ్రహ్మాస్త్రాలతో తనను ప్రశ్నించి అల్లరి పెడుతూంది.

ఇరవై నాలుగు గంటల్లో కృషిని నామరూపాలు లేకుండా చేయాలనుకున్నాడు కాని ఆ సాయంకాలం తెలిసింది.

కృషి ఇప్పటికే డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కి, ముఖ్యమంత్రికి, హోం సెక్రెటరీలకీ లెటర్సు పంపింది.

చౌదరి మూలంగా తనకు ప్రాణహాని ఉందని, తనకేదన్నా జరిగితే చౌదరిగాని, ఆయన మనుషులుగాని కారణమని ఆ లెటర్స్ సారాంశం.

ఆ విషయం తెలియ చెప్పింది సాక్షాత్తు నగర పోలీస్ కమీషనరే.

అప్రతిభుడైపోయాడు చౌదరి.

కృషి ఎత్తుకి పై ఎత్తులు వేయడం లోనే కాదు అసలు ఎత్తు వేయకుండా సైతం అవాంతరాలు సృష్టించగలదు.

అంతే. . .

ఏ మూలనుంచి దెబ్బతీయాలో నిర్ణయించుకున్నాడు ఆ రాత్రే.

ఎమ్మెల్యే రాజారావ్‌ని పిలిచాడు అర్జెంటుగా.

“ఉపాధ్యాయకి నగరంలో ఎన్ని ఫ్యాక్టరీలున్నా అతడికి చాలా లాభాల్ని తెస్తున్న సంస్థ కృషి ఫార్మాస్యూటికల్స్. అందులో రేపు ఉదయానికల్లా కార్మికులు తిరుగుబాటు చేయాలి - నోటీసు అవసరం లేకుండా సమ్మె ప్రారంభించాలి.”

“కాని ఎలా” కంగారుగా చూశాడు రాజారావు.

“ఎలాగో నాకు తెలీదు” ఆవేశంగా అన్నాడు చౌదరి. “కాని జరిగితీరాలి. అక్కడ యూనియన్ ప్రెసిడెంట్ నీ మనిషే కాబట్టి యిదంతా నువ్వు మేనేజ్ చేయాలి. ఎంత ఖర్చయినా ఫర్వాలేదు.”

0 0 0 0

“ఏమిటిదంతా”

హఠాత్తుగా కార్మికులు ప్రారంభించిన సమ్మె మూలంగా నగరానికి తిరిగివచ్చిన ఉపాధ్యాయ కృషి ఫార్మాస్యూటికల్స్ జనరల్ మేనేజరునీ, పర్సనల్ మేనేజరునీ ఇంటికి పిలిపించాడు. “వున్నట్టుండి ఈ సమ్మె ఏమిటి”

“సర్” చెప్పాడు జనరల్ మేనేజరు “సరైన కారణం మాకూ కనిపించడం లేదు. ఉదయం షిఫ్టు ప్రారంభమైన అరగంటకి పేకింగ్ సెక్షనులో పదిమంది ఎంప్లాయీస్ గుంపుగా

మందీ అతడ్ని కొట్టారు.  యాజమాన్యం జులుం నశించాలి అంటూ యూనియన్ ప్రెసిడెంట్‌తో బాటు ఫ్యాక్టరీ బయటికి నడిచారు మొత్తం కార్మికులంతా.  సెక్యూరిటీ సిబ్బంది ఫోన్ చేయగానే వచ్చాను. అప్పటికే గేటు ముందు స్లోగన్స్‌తో అల్లరి చేస్తుంటే ప్రెసిడెంట్‌ని చర్చలకి రమ్మన్నాను.  రానన్నాడు.  నేనే వెళ్ళాను.  సూపర్వైజరు ఓ కార్మికుడ్ని కొట్టాడు కాబట్టి అతడ్ని ఉద్యోగంలో నుంచి టెర్మినేట్ చేయమని అడిగాడు ప్రెసిడెంట్.  అంతవరకూ ఫ్యాక్టరీలో అడుగుపెట్టమని రభస చేశాడు.''

నిశ్శబ్దంగా వింటున్నాడు ఉపాధ్యాయ . . . చాలా చిన్న కారణం అది.

``అప్పటికే జరిగింది ఎంక్వయిరీ చేసి నిర్ణయించేక సూపర్వయిజరు నేరస్థుడైతే చర్య తీసుకుంటామన్నా వినడం లేదు. అతడ్ని ఉద్యోగంలో నుంచి ముందు సేక్ చేస్తే తప్ప చర్చలకి అవకాశం లేదన్నారు'' పర్సనల్ మేనేజరు చెప్పాడు వివరంగా.  ``సమ్మెకి నోటీస్ ఇవ్వకుండా ఇలా చేయడం ఇల్లీగల్ అని స్పష్టం చేశాను కూడా.''